**భద్రతా విషయాలపై భారత్-నేపాల్ ద్వైపాక్షిక సంప్రదింపుల గ్రూప్ (BCG)**

**12 వ సమావేశము**

జూన్ 10, 2016

భద్రతా విషయాలపై భారత్-నేపాల్ ద్వైపాక్షిక సంప్రదింపుల గ్రూప్ (BCG) యొక్క 12 వ సమావేశము న్యూ ఢిల్లీ లో 9 జూన్ 2016 న జరిగినది. భారత డెలిగేషన్ కు భారత ప్రభుత్వ విదేశాంగ శాఖలోని సంయుక్త కార్యదర్శి (నార్త్) శ్రీ అభయ్ ఠాకూర్ నేతృత్వం వహించగా, నేపాల్ డెలిగేషన్ కు నేపాల్ ప్రభుత్వ విదేశాంగ శాఖ లో సంయుక్త కార్యదర్శి (దక్షిణ ఆసియా) శ్రీ ప్రకాష్ కుమార్ సువేది నేతృత్వం వహించారు. రెండు దేశాల డెలిగేషన్లలో వారి వారి రక్షణ మంత్రాలయాల నుంచి, ఇండియన్ ఆర్మీ మరియు నేపాల్ ఆర్మీ లలోని వివిధ విభాగాల నుండి మరియు శిక్షణ ఇంకా ఆపరేషన్స్ విభాగాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశానికి వచ్చిన నేపాలిస్ డెలిగేషన్ కార్యక్రమములో ఇండియన్ ఆర్మీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ ను వెళ్ళి కలువుట మరియు నేషనల్ దిశాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (NDRF) ఇంకా నేషనల్ డిఫెన్స్ కాలేజీ (NDC) తో ముఖాముఖీ వున్నాయి.

పరస్పర భద్రత అంశాలకు చెందిన విషయాలు మరియు రక్షణ ఇంకా శిక్షణ అవసరాలు, నిపుణుల/శిక్షకుల మార్పిడి, ఉపద్రవ నిర్వహణ లో సహకారం, మరియు అక్టోబర్/నవంబర్ 2016 లో నేపాల్ లో బెటాలియన్ స్థాయిలో జరగనున్న 10 వ సూర్య కిరణ్ సంయుక్త సైనిక విన్యాసాలు ఈ BCG చర్చలలో చోటు చేసుకున్నాయి.

న్యూ ఢిల్లీ
జూన్ 10, 2016